# మృతుల కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్





హుజురాబాద్//మన ప్రజాప్రతినిధి మే 17: ఈరోజు హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారు ఇందులో భాగంగా ఈరోజు హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో మిడిదొడ్డి మధునయ్య గారు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి %ూాజూ% చెర్మెన్ కౌర్ సుగుణాకర్ రెడ్డి గారు మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిడిదొడ్డి శ్రీనివాస్ మాజీ యంపిటిసి సభ్యులు రాజేశ్వరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**-డీలర్ల వద్దే కొనుగోలు చేయాలి**
**-లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలు కొనొద్దు**
**-ఎంఆర్‌పీ ధర చూసుకోవాలి**
**-వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలి**
**-పంటకాలం పూర్తయ్యే వరకు బిల్లులు భద్రంగా ఉంచాలి**
**-మండల వ్యవసాయ అధికారి రాజు, మండల ఎస్సై ప్రవీణ్ కుమార్**



ప్రజాప్రతినిధి //కోదాడ: రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు మండల వ్యవసాయ అధికారి రాజు,ఎస్సై ప్రవీణ్ కుమార్ సూచించారు. రానున్న వానాకాలం సీజన్‌లో పంటలు పండించే రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. శనివారం మునగాల మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్లో వచ్చిన పత్తి విత్తనాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ..వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,రైతులు విత్తనాల కొనుగోలులో మోసపోవద్దని,జాగ్రత్తగా వ్యవహరించాలని రైతులకు సూచించారు.పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా రసీదు పొందాలన్నారు.లైసెన్స్ లేని వారి దగ్గర విత్తనాలు కొనరాదని,వారి వివరాలు వ్యవసాయాధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. విత్తనాలు కొనేముందు తప్పనిసరిగా ఎంఆర్‌పీ ధర చూసుకొని, రసీదుపై సంతకాలు చేయాల్సిందిగా ఆయన రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రైతులకు నకిలీ విత్తనాలు, పురుగు మందులు,ఎరువులు అమ్మితే ఎంతటి వారినైన ఉపేక్షించేదిలెదని అన్నారు. రైతులకు విత్తనాలు, పురుగు మందులు ఇచ్చినప్పుడు తప్పని సరిగా రసీదులు ఇవ్వాలని తెలిపారు.అనమతులు లేని కంపెనీల నుంచి గాని, అథరైజ్డ్ లేని కంపెనీ విత్తనాలు,ఎరువులు, క్రిమి సంహారక మందులు అమ్మడం గాని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుతుందని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# వేసవిలో నర్సరీ మొక్కలను జాగ్రత్తగా పెంచాలి

**-నర్సరీల్లో మొక్కల సంరక్షణకు శ్రద్ధ వహించాలి**
**-నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**-వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలి**
**-జెడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష**



ప్రజా ప్రతినిధి కోదాడ:గ్రామాల్లో నర్సరీలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,నర్సరీల్లో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని,వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీటిని అందించాలని జెడ్పీ డిప్యూటీ సీఈవో శిరీష అన్నారు. శనివారం మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మొక్కలకు ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎండలు ఎక్కువైనందున నర్సరీల్లో మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు సమయాల్లో నీటిని అందించాలని నర్సరీల నిర్వహకులకు సూచించారు. ఎండల నుండి మొక్కలను కాపాడేందుకు షెడ్ నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కల సంరక్షకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా మొక్కలు ఎండిపోతే తక్షణమే వాటి స్థానంలో కొత్త మొక్కలను సిద్ధం చేయాలన్నారు.నర్సరీలో మొక్కల పెంపకంలో అలసత్వం చూపొద్దని, నిర్దేశించిన లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలన్నారు.నర్సరీలపై షెడ్‌నెట్లను మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలని సూచించారు.